అనంతలో సోమానీ గ్రాండే షోరూమ్‌ను ప్రారంభించిన సోమానీ సిరామిక్స్

అనంతపురం,జూలై15.అక్షర టైమ్స్:- సిరామిక్ టైల్స్, బాత్‌వేర్, బిల్డింగ్ సొల్యూషన్స్ తయారీలో ప్రపంచంలోనే అగ్రగామి సంస్థ సోమానీ సిరామిక్స్ లిమిటెడ్ సోమానీ సిరామిక్స్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో అలనీ టైల్స్ పార్క్ ఆధ్వర్యంలో తన మొట్టమొదటి గ్రాండే షోరూమ్‌ను సంస్థ జాయింట్ ప్రెసిడెంట్ రాహుల్ శర్మ ప్రారంభించారు. దీనిద్వారా ఏపీలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంది. 4,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కొత్త షోరూమ్, సోమానీ యొక్క సరికొత్త టైల్స్, బాత్ వేర్, శానిటరీ వేర్ కలెక్షన్ లను ప్రదర్శిస్తుందని, అదే సమయంలో వినియోగదారులకు ఒక సంపూర్ణ బ్రాండ్ అనుభవాన్ని అందిస్తుందని జాయింట్ ప్రెసిడెంట్ రాహుల్ శర్మ అన్నారు.ఈ విశాలమైన ప్రదేశం, వినియోగదారులు అనేక రకాల ఉత్పత్తులను అన్వేషించడానికి, నిపుణుల మార్గదర్శకత్వం పొందడానికి, అదే విధంగా ఇళ్లు, ప్రాజెక్టుల కోసం సరైన ఎంపికలు చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని, మొదటి గ్రాండే షోరూమ్ ప్రారంభంతో, వేగంగా అభివృద్ధి చెందుతున్న అనంతపురం, దాని పరిసర ప్రాంతాల మార్కెట్‌కు సోమనీ యొక్క ప్రీమియం ఉత్పత్తులను తీసుకురావాలని మేము కోరుకుంటున్నామన్నారు. ఇది గృహ యజమానులు, ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, బిల్డర్ల యొక్క విభిన్న అవసరాలను తీరుస్తుంది. మొదటి గ్రాండే షోరూమ్, కంపెనీ రిటైల్ విస్తరణ వ్యూహంలో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారతదేశం అంతటా నాణ్యత, ఆవిష్కరణ వినియోగదారు-కేంద్రీకృత పరిష్కారాలను అందించడంలో దాని నిబద్ధతను బలపరుస్తుందని పునరుద్ఘాటించారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా/శ్రీ సత్యసాయి జిల్లా

త్వరలోనే సాకారం కానున్న బంగారం కల

రామగిరి బంగారు గనుల్లో మైనింగ్ కు త్వరలోనే ఆక్షన్

స్పష్టమైన ప్రకటన చేసిన మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ తో కలిసి మైనింగ్ ప్రాంతం పరిశీలన

గత కార్మికులు, స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న మంత్రి

ఇక్కడ ఖనిజాన్ని చోరీ చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరిక

జొన్నగిరి కంటే ఎక్కువగా బంగారం ఉందన్న మంత్రి రవీంద్ర

ఇది మా ప్రాంత ప్రజల కల అన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం,జూలై15.అక్షర టైమ్స్:- రాష్ట్రంలో జొన్నగిరికి మించిన మరో గోల్డ్ మైన్ అందుబాటులోకి రానుందని మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలంలో మూత పడ్డ భరత్ గోల్డ్ మైన్ యూనిట్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఇతర జిల్లా టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. బంగారం గనులున్న ప్రాంతాన్ని మొత్తం వారు పరిశీలించారు. అలాగే గతంలో అక్కడ పని చేసిన కార్మికులు, స్థానికులతో మంత్రి, ఎమ్మెల్యే సునీత మాట్లాడారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించి ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర గార్ల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమై మినిట్స్ పుస్తకంలో సంతకాలు చేశారు. బంగారు గనుల్లో పనిచేసిన వారితో అర్జీలు స్వీకరించారు. ఆ తర్వాత పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు.

మా ప్రాంత కల ఇది.. పరిటాల సునీత

ముందుగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బంగారం మైనింగ్ చేస్తున్న సమయంలో ఎంతో మందికి ఉపాధి ఉండేదన్నారు. పరిటాల రవీంద్ర కార్మిక సంఘం నాయకునిగా కూడా పని చేశారని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో మైనింగ్ మూసివేసినప్పటి నుంచి వారికి ఉపాధి కరవైందన్నారు. అంతే కాకుండా విలువైన ఖనిజాన్ని గత వైసీపీ ప్రభుత్వంలో ఇక్కడి నుంచి తరలించారన్నారు. అప్పుడు కేసులు పెట్టేందుకు వెళ్లినా కూడా పోలీసులు స్పందించలేదన్నారు. సుమారు వెయ్యి టిప్పర్ల ఖనిజాన్ని ఇక్కడ నుంచి వైసీపీ నాయకులు తరలించుకుపోయారన్నారు. అంతే కాకుండా మైనింగ్ మళ్లీ మొదలుపెడుతామని చెప్పి ప్రజల్ని మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేయగా.. మైనింగ్ ని తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఇతర ప్రాంతాల కంటే ఇక్కడ ఎక్కువగా బంగారం దొరుకుతుందన్నారు. ఇక్కడ మైనింగ్ తిరిగి ప్రారంభిస్తే వందలాది కుటుంబాలకు మేలు జరుగుతుందని.. ఎంతో మంది ఉపాధి లభిస్తుందన్నారు. మా ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం అవుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

జొన్నగిరి కంటే ఎక్కువ బంగారం

మంత్రి కొల్లు రీవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అపార ఖనిజ సంపద ఉన్నప్పటికీ.. గత పాలకులు మైనింగ్ వ్యవస్థ ను నిర్వీర్యం చేశారని.. కొన్ని చోట్ల దోపిడీకు పాల్పడ్డారన్నారు. ఉన్న మైనింగ్ లను సరిగా నిర్వహించకపోవడం, ఖనిజాన్ని దోపిడీ చేయడం వంటివి చేశారన్నారు. కొత్త వాటి గురించి అసలు ఆలోచించలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక.. మైనింగ్ గ్రోత్ 36శాతం పెరిగిందన్నారు. ఇది గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఇటీవల కర్నూలు జిల్లా జొన్నగిరిలో మైనింగ్ ప్రాంభించామన్నారు. అక్కడ రోజుకు ఒక కిలో బంగారం తీస్తున్నారన్నారు. అలాగే ఇప్పుడు రామగిరి ప్రాంతంలో కూడా బంగారం గనులను మళ్లీ తెరిపిస్తామన్నారు. ఇప్పటికే జీఎస్ఐ వారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని.. కేంద్రం కూడా అనుమతి ఇచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 416 ఎకరాల్లో 108 హెక్టార్ల లో మైన్ ఉందన్నారు. జొన్నగిరిలో టన్నుకు ఒక గ్రాము బంగారం వస్తే.. రామగిరిలో టన్నుకు 4గ్రాముల బంగారం లభిస్తుందన్నారు. ఇది క్రమంగా 6.5 గ్రాములకు కూడా చేరుతుందన్నారు. అందుకే చిత్తూరు జిల్లాలో చిగురుగుంట, రామగిరి తో పాటు మూడు ప్రాంతాలను గుర్తించామని.. త్వరలోనే యాక్షన్ పిలుస్తామన్నారు. బ్రిటీష్ కాలం నుంచి 2002వరకు ఇక్కడ మైనింగ్ జరిగింది.. భారత్ మైన్స్ వారు 2001లో ఆపేశారన్నారు. ఇటీవల 2023లో మిషనరీతో పాటు ఇక్కడున్న ఖనిజాన్ని తీసుకెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇక్కడ మొత్తం 4లక్షల 60వేల టన్నుల ఖనిజం ఉండాలని అందులో లక్ష టన్నుల వరకు చోరీ అయినట్టు తెలుస్తోందన్నారు. దీనిపై కచ్చితంగా ఎంక్వైరీ జరుగుతుందని.. అది ఎవరు చేసినా చర్యలు మాత్రం తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో ఖనిజాన్వేషణ వేగంగా జరుగుతోందన్నారు. గోల్డ్, మ్యాగ్నటీస్, ?ఐరన్ ఓర్ వంటి ఖనిజాన్ని వెలికి తీసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. దీని వలన రాయల్టీతో పాటు ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఓబుళాపురం ప్రాంతంలో కూడా ఖనిజాన్ని ఎత్తుకెళ్లారన్నారు. ఈ ప్రాంతంలో కూడా త్వరలో మైనింగ్ ప్రారంభిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

కలెక్టర్ హామీ జర్నలిస్టుల ఆమరణ దీక్ష విరమణ

అనంతపురం,జూలై15.అక్షర టైమ్స్:- అనంతపురం ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు జరపాలని నాలుగవ రోజు జర్నలిస్టులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కు రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణతో పాటు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ స్పందించారు. తక్షణం ఎన్నికలు జరిపేలా తగిన చర్యలు తీసుకోవాలని ఐ అండ్ పి ఆర్ ఏడి బాల కొండయ్యకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశానుసారం ఎన్నికలు నిర్వహిస్తామని దీక్షలో కూర్చున్న జర్నలిస్టులకు ఏడి హామీ ఇవ్వడంతో దీక్షను తాత్కాలికంగా విరమించుకున్నారు. ఈనెలాఖరులోగా హామీ నెరవేరని పక్షంలో మళ్లీ ఆమరణ నిరాహార దీక్షలకు పోతామని సీనియర్ జర్నలిస్ట్ చెరుకూరి రామాంజనేయులు, రవి, రామ్మూర్తి, త్యాగరాజు, క్రైమ్ రిపోర్టర్ రమేష్, కుమార్, భాస్కర్, హరికృష్ణ , కుల్లాయప్పలు స్పష్టం చేశారు. ఈ దీక్షలకు పలువురు సీనియర్ జర్నలిస్టులు కుల, ప్రజా సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు.

నైపుణ్యమే భవిష్యత్తుకు బంగారు బాట

గాండ్లపెంట పీఎం శ్రీ జెడ్పీ పాఠశాలలో అంతర్జాతీయ నైపుణ్యాల దినోత్సవం ఘనంగా

గాండ్లపెంట,జూలై15.అక్షర టైమ్స్:- నేటి పోటీ ప్రపంచంలో సాధారణ విద్యతో పాటు ఏదో ఒక రంగంలో ప్రత్యేక నైపుణ్యాన్ని సొంతం చేసుకున్నప్పుడే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ నైపుణ్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని గాండ్లపెంట పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు, ప్రపంచవ్యాప్తంగా కొరియా, జపాన్, చైనా వంటి దేశాలు నైపుణ్యాధారిత విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాయని, అదే దిశగా భారత ప్రభుత్వం కూడా పాఠశాలల ద్వారా విద్యార్థులకు ఆధునిక వృత్తి నైపుణ్యాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పదో తరగతి విద్యతో పాటు వివిధ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ప్రమాణపత్రాలు అందించడం ద్వారా ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తోందని వివరించారు.పి ఎమ్ జెడ్పి పాఠశాలలో రిటైల్ విభాగంలో రజిత, ఎలక్ట్రానిక్స్‌లో కుమారి, ఆటోమోటివ్ విభాగంలో వెంకటేశ్ విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తూ వారి ప్రతిభను మెరుగుపరుస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల అభివృద్ధి కోసం వారు చూపుతున్న అంకితభావాన్ని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రిటైల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ విభాగాల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నప్పయ్య, పీటీఎం మురాద్ వలి, లక్ష్మీనారాయణ రెడ్డి, బాబు, రత్నం, ప్రసన్నలక్ష్మి, ఉమామహేష్, రాజశేఖర్ తదితరులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాత్రికేయులతో కలిసి టీడీపీ నాయకుల వనభోజన కార్యక్రమం

ప్రకృతి ఒడిలో ఆత్మీయంగా వనభోజన వేడుక

పాత్రికేయుల సేవలు అభినందనీయమన్న శ్రీనాథ్ మూర్

గుడిబండ,జూలై15.అక్షర టైమ్స్:- గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి ఆధ్వర్యంలో బుధవారం వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రకృతి ఒడిలో ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం స్థానిక నాయకులు, పాత్రికేయులు, కార్యకర్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పరస్పర స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసింది.ఈ సందర్భంగా శ్రీనాథ్ మూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజానికి వాస్తవ సమాచారాన్ని అందించడంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. మీడియా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తోందని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి విలేకరుల సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి పాత్రికేయుడికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఆయన ఆహ్వానం మేరకు గుడిబండ మండలానికి చెందిన పలువురు పాత్రికేయులు కార్యక్రమానికి హాజరై వనభోజనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు, నాయకులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుని వివిధ సామాజిక, ప్రజా సమస్యలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రకృతి మధ్యలో ఆహ్లాదకరంగా సాగిన ఈ కార్యక్రమం అందరిలో స్నేహస్ఫూర్తిని పెంపొందించింది. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు షబ్బీర్, ఈనాడు సీనియర్ జర్నలిస్టు బి.హెచ్. రాయుడు, ఈనాడు ప్రతినిధి నాగరాజు, ప్రజాశక్తి ప్రతినిధి రంగనాథ్, తెలుగోడు ప్రతినిధి రంగధామ అంజన్, విశాలాంధ్ర ప్రతినిధి శివన్న, వార్త దినపత్రిక ప్రతినిధి తిమ్మన్న, అక్షర టైమ్స్ ఆర్ సి ఇంచార్జ్ గోవిందరాజు, సూర్యా దినపత్రిక రిపోర్టర్ దేవరాజు, కాకతీయ దినపత్రిక ప్రతినిధి రఘు తదితరులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నేడు టిడిపి కార్యాలయంలో మండల కూటమి నాయకుల సమావేశం

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమస్యలపై ప్రజాధర్బార్

పామిడి,జూలై15.అక్షర టైమ్స్:- పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు నేడు 16న గురువారం ఉదయం 10 గంటలకు పామిడి పట్టణం టిడిపి కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, మరియు ఆయన తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కావున పామిడి మండల మరియు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై ఏవైనా సమస్యలు ఉంటే అర్జీ రూపంలో ఈఅవకాశాన్ని సద్వినియోగపరుచుకుని మీకు ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యేకి అర్జీ రూపంలో విన్నవించుకొని పరస్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని సమస్యలున్న ప్రజలు సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా టిడిపి కన్వీనర్లు మోహన్ కృష్ణ, సురేష్ రెడ్డి తెలపడమైనది.

రాయదుర్గం పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారం దిశగా అడుగులు: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం,జూలై15.అక్షర టైమ్స్:- రాబోయే రోజుల్లో రాయదుర్గం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కార్యాచరణ చేపట్టామని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని 9వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వేసవిలో పట్టణ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకుని స్థానికంగానే స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో పట్టణంలోని 15 ప్రాంతాల్లో బోర్లు, నీటి ట్యాంకులు, మోటార్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏడు ప్రాంతాల్లో పాత బోర్లను మరమ్మతు చేసి కొత్త ట్యాంకులు ఏర్పాటు చేయగా, మరో ఎనిమిది ప్రాంతాల్లో కొత్త బోర్లు, మోటార్లు, ట్యాంకులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ పనుల కోసం రూ.19.40 లక్షల మున్సిపల్ నిధులు వినియోగించినట్లు తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వం మంజూరు చేసిన అమృత్--2 పథకం కింద 78కోట్లతో పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రాబోయే 20 సంవత్సరాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం కల్పించేలా మౌలిక సదుపాయాలు విస్తరింప చేస్తున్నామని చెప్పారు. అమృత్--2 పనులు పూర్తయితే రాయదుర్గం పట్టణ ప్రజలకు రాబోయే 20 ఏళ్ల పాటు తాగునీటి సమస్య తలెత్తదని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా,గాజుల వెంకటేశులు, గుద్దిటి లోకేష్,రావుత్ రాజశేఖర్,ఆనంద్,అన్నే బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

పామిడి ఈవో శివమూర్తికి ప్రైవేట్ సేవా సంస్థ గణ సన్మానం

పామిడి,జూలై15.అక్షర టైమ్స్:- స్థానిక పామిడి మేజర్ పంచాయతీ కార్యదర్శి(ఇఓ)ను బాసర విజన్ ఇండియా ప్రైవేట్ సేవాసంస్థ వారు మర్యాదపూర్వకంగా బుధవారం కలసి పంచాయతీ కార్యాలయంలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర భావసార క్షత్రియ యువజన సంఘం అధ్యక్షుడు ఉత్తర్కర్ మంజునాథరావు మాట్లాడుతూ పామిడి పంచాయతీ కార్యాలయం పరిధిలోని ప్రాంతాలలో నిరంతరం మా సంఘం సేవాదృక్పథంతో పలు ప్రజా సేవాకార్యక్రమాలను చేస్తుంటామని, అవసరం ఏర్పడినప్పుడు మాకు పిలుపునిస్తే మాసంఘం సభ్యులు పాల్గొని చేయూత సహాయం చేయగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంజునాథరావు, నాగార్జున,హరీష్, ఖాదర్ బాషా, జగన్నాథరావు, మహేష్, అనిల్ పాల్గొన్నారు.

ముదిగుబ్బలో సీఐటీయూ మండల సమన్వయ కమిటీ ఏర్పాటు

కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు

ముదిగుబ్బ,జూలై15.అక్షర టైమ్స్:- శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలో సీఐటీయూ మండల సమన్వయ కమిటీని మండల కార్యదర్శి బాబ్జాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాబ్జాన్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు కార్మికులను తీవ్ర అన్యాయానికి గురిచేస్తున్నాయని ఆరోపించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30, 31 తేదీలలో పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ కార్మికులు, ఆటో కార్మికులు, హమాలీ యూనియన్ సభ్యులు తదితర కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బాబ్జాన్, కో-కన్వీనర్ ఓబులేసు, హరి ఆవాజ్ గౌరవ అధ్యక్షులు ఫక్రుద్దీన్, అల్లా బకాష్, నౌషాద్, హమాలీ యూనియన్ నాయకులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో శక్తి టీం అవగాహన సదస్సు

బాల బాలికలపై నేరాలు - సైబర్ మోసాలపై పోలీసుల అవగాహన

బుక్కరాయసముద్రం,జులై15.అక్షర టైమ్స్:- అనంతపురం రూరల్ సబ్ డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ పరిధి వెంకటాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాల బాలికలపై జరుగుతున్న నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ అడిషనల్ ఎస్పీ మహబూబాషా ఉత్తర్వులతో, బుక్కరాయసముద్రం సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు కల్పించిన అవగాహన 1. శక్తి యాప్ : డౌన్లోడ్ చేసుకోవడం, అత్యవసర సమయంలో ఉపయోగం. 2. డ్రగ్స్ గంజాయి: వాటి వల్ల కలిగే నష్టాల గురించి. 3. పోక్సో చట్టం: బాలలపై లైంగిక వేధింపుల చట్టం గురించి పూర్తి అవగాహన. 4. బాల్య వివాహాలు: బాల బాలికలపై జరుగుతున్న నేరాల గురించి. 5. హెల్ప్ లైన్లు: డయల్ 100 / 1098 / 112 / 181 నంబర్ల వినియోగం. 6. ఆర్థిక మోసాలు: ఫేక్ ఫోన్స్, బ్యాంకు ఓటీపీ ల గురించి. 7. ఎటిఎం మోసాలు: కార్డు వాడకంలో జాగ్రత్తలు. 8. సైబర్ నేరాలు: ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ. ఈ సందర్భంగా సీఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఏదైనా సమస్య వచ్చినా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఈఓ శక్తి టీం సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవాలయ హుండీ చోరీ కేసులు ఛేదన

ముగ్గురు నిందితుల అరెస్ట్.. నగదు, సీసీ కెమెరాలు,ఆటో స్వాధీనం

ఉరవకొండ,జూలై15.అక్షర టైమ్స్:- ఉరవకొండ మండలంలోని పెన్నహోబిలం శ్రీ ఉద్భవ మహాలక్ష్మి దేవాలయం, కొనకొండ్ల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో ఇటీవల జరిగిన హుండీ చోరీ కేసులను ఉరవకొండ పోలీసులు ఛేదించారు. సీఐ బి.మహానంది, ఎస్ఐ పి. జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసింది. పోలీసులకు అందిన సమాచారంతో బుధవారం వజ్రకరూరు మండలం ఎస్‌వీ గోడౌన్ సమీపంలో తోటకూర గుజ్జల విశ్వతేజ (21), తలారి వంశీకృష్ణ (20), బోయ మహేష్ (20)లను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా గుంతకల్లు పట్టణానికి చెందినవారని పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.20,600 నగదు, పెన్నహోబిలం దేవాలయానికి చెందిన నాలుగు సీసీ కెమెరాలు, వజ్రకరూరు మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయానికి చెందిన ఒక హుండీ, చోరీలకు వినియోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉచిత ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లకు దరఖాస్తులు ఆహ్వానం

జూలై 31లోపు అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి

ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ పిలుపు

కదిరి,జూలై15.అక్షర టైమ్స్:- సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకుడు మన్సూర్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు స్వయం ఉపాధి, విద్య, ఉద్యోగం, రోజువారీ అవసరాల కోసం సులభంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ పొందదలిచిన వారు జూలై 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు 80 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యాన్ని నిర్ధారించే దివ్యాంగుల ధ్రువీకరణ పత్రం, యూడీఐడీ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తులను తలుపుల ఎంఆర్వో కార్యాలయం ఎదురుగా ఉన్న ఫ్రెండ్స్ ట్రస్ట్ కార్యాలయంలో నేరుగా అందజేయవచ్చని, లేదా అవసరమైన పత్రాలను స్కాన్ చేసి 9494298616 నంబర్‌కు పంపవచ్చని వివరించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడు ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ రామకృష్ణ మఠం స్థాపనకు స్థలం కేటాయించండి

ఎమ్మెల్యే పరిటాల సునీతకు రామకృష్ణ సేవా సమితి సభ్యుల విజ్ఞప్తి

క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతతో సమావేశం

అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చిన సునీత

అనంతపురం,జూలై15.అక్షర టైమ్స్:- వైద్యం, విద్యతోపాటు వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీ రామకృష్ణ మఠం స్థాపనకు స్థలం కేటాయించాలని.. రామకృష్ణ సేవా సమితి సభ్యులు ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతతో వారు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మఠం చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. శ్రీ రామకృష్ణ పరమహంస, శారదాదేవి, స్వామి వివేకానందల ఆదర్శాలతో ఆధ్యాత్మిక, విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మఠం ద్వారా నిత్య పూజలు, ధ్యాన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, యువతకు విలువలతో కూడిన విద్య, వ్యక్తిత్వ వికాస శిక్షణ, ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక ఆరోగ్య సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితుల్లో సహాయక సేవలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ మఠం రాష్ట్రాడు నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయడం వలన స్థానిక ప్రజలకు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కేంద్రంగా నిలిచి, భావితరాలకు కూడా ఉపయోగపడే విధంగా ఉంటుందని వివరించారు. అయితే మఠం కార్యకలాపాలకు సుమారుగా 10 ఎకరాల వరకు స్థలం అవసరం ఉంటుందని చెప్పారు. కామారుపల్లి వద్ద ఈ స్థలాన్ని గుర్తించామని.. ఆ స్థలాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే పరిటాల సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో చర్చించి నిబంధనల మేరకు సాధ్యమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రజలతోనే ఉందాం ప్రతి మనసును గెలుద్దాం

పట్టణ నాయకులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపు

రాయదుర్గం,జూలై15.అక్షర టైమ్స్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయభేరి మోగించేలా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పట్టణ నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులను పేరుపేరునా అభినందించారు. వారి సమిష్టి కృషి వల్లే కార్యక్రమం సమర్థవంతంగా పూర్తైందని ప్రశంసించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ మరో రెండు నెలల పాటు కొనసాగే అవకాశం ఉన్నందన్నారు. జాబితాలో పేరు లేని అర్హుల వివరాలను అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో సకాలంలో బీఎల్‌వోలు కు అందజేయాలని సూచించారు. చనిపోయినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారి వివరాలను గుర్తించడంతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అర్హులైన ఓటర్లకు అవసరమైన పత్రాలు సమర్పించి వారి పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రస్తుతం పరిశీలనలో ఉన్న ఓటర్ల వివరాలను నెలరోజుల్లో పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా పార్టీ నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. అవసరమైతే వారి పూర్వీకులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను కూడా సేకరించి నమోదు ప్రక్రియకు సహకరించాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా మన ఓటర్లను మనమే కాపాడుకోవాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, ముందుగా మున్సిపల్ ఎన్నికలు, అనంతరం జిల్లా, మండల పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే పార్టీని మరింత పటిష్టం చేయడానికి ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో ప్రతి నాయకుడు ప్రతిరోజూ కనీసం రెండు గంటల పాటు ప్రజల మధ్య గడుపుతూ వారి సమస్యలు తెలుసుకుని, కష్టసుఖాల్లో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసం, ఆశీర్వాదం సంపాదించుకోవడం ద్వారానే ఎన్నికల్లో విజయం సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి మనసు గెలిస్తేనే విజయం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, క్లస్టరు ఇంచార్జిలు పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్ బాషా, సెంట్రల్ స్టోర్ చైర్మన్ పూజరి శివ, బండి భారతి, కురుబ ప్రశాంతి, ప్రధాన కార్యదర్శి కిరణ్, జమీల్ ఖాన్, రజశేకర్,ధనర్జున,డబ్బిడి శివ,లోకేష్, ఆనంద్, పైతోట రామంజి తదితరులు పాల్గొన్నారు.

మాటలతో కాదు చేతలతో మైనార్టీలకు అండగా కందికుంట

శిథిలావస్థ నుంచి ఆధునిక హంగులకు ముస్లిం ఫంక్షన్ హాల్

వైసీపీ విమర్శలు వాస్తవాలకు దూరం..

అభివృద్ధిని చూసి మాట్లాడాలి: డైమండ్ ఇర్ఫాన్

కదిరి,జూలై15.అక్షర టైమ్స్:- కదిరి నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధికి మాటలు కాదు... చేతల్లోనే సమాధానం చెబుతున్న నాయకుడు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అని కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుకున్న ముస్లిం ఫంక్షన్ హాల్‌ను అత్యాధునిక సౌకర్యాలతో పునర్నిర్మిస్తున్న పనులను బుధవారం మైనార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన డైమండ్ ఇర్ఫాన్, వాస్తవాలను పక్కనబెట్టి రాజకీయ విమర్శలు చేయడం కంటే అభివృద్ధిని కళ్లారా చూసి మాట్లాడాలని ప్రతిపక్షాలకు హితవు పలికారు. డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ... ముస్లిం మైనార్టీల సంక్షేమం విషయంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు ఉన్న చిత్తశుద్ధికి ఈ ఫంక్షన్ హాల్ నిదర్శనమన్నారు. గతంలో తన సొంత నిధులతో ముస్లిం సోదరుల కోసం ఫంక్షన్ హాల్ నిర్మించి అందించిన వ్యక్తి కందికుంటేనని గుర్తు చేశారు. అయితే గత ఐదేళ్లలో కనీస నిర్వహణ కూడా లేకపోవడంతో భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, పైకప్పు దెబ్బతిని వర్షపు నీరు లోపలికి చేరడంతో వివాహాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. మైనార్టీల సంక్షేమం పేరుతో గొప్పలు చెప్పుకున్న వైసీపీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఈ భవనాన్ని ఎందుకు పట్టించుకోలేదని డైమండ్ ఇర్ఫాన్ ప్రశ్నించారు. ఇప్పుడు ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతుండగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితిని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ముస్లిం పెద్దలు, మైనార్టీ నాయకులతో చర్చించి ఫంక్షన్ హాల్‌ను తాత్కాలికంగా మూసివేసి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో ఆధునిక హంగులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పనులు పూర్తయిన తర్వాత ముస్లిం మైనార్టీలకు మరింత గౌరవప్రదమైన, సౌకర్యవంతమైన వేదిక అందుబాటులోకి వస్తుందని చెప్పారు. "అభివృద్ధిని అడ్డుకోవడం కాదు అభినందించడం నేర్చుకోండి" అంటూ డైమండ్ ఇర్ఫాన్ ప్రతిపక్షాలకు సూచించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారాలతో రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూడటం మానుకోవాలని, కళ్లముందు జరుగుతున్న అభివృద్ధిని కప్పిపుచ్చడం ఎవరి వల్ల కాదని స్పష్టం చేశారు. మైనార్టీలపై నిజమైన ప్రేమ ఉంటే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కాదు... వారి కోసం జరిగే అభివృద్ధి పనులకు సహకరించాలని డైమండ్ ఇర్ఫాన్ అన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా ప్రతి వర్గం అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా స్వయంగా ముస్లిం ఫంక్షన్ హాల్‌ను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని డైమండ్ ఇర్ఫాన్ పిలుపునిచ్చారు. అభివృద్ధి రాజకీయాలకు ప్రజలే సరైన తీర్పు చెబుతారని, నిరాధార ఆరోపణలకు ప్రజల మద్దతుతోనే సమాధానం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఖాసీం, మాజీ కౌన్సిలర్ మహబూబ్ బాషా, క్లస్టర్ ఇన్‌చార్జి హైదర్, టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ కైఫ్, జావీద్, కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు కేటాయించాలని గుత్తిలో ఏపీ ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్ష

ఎస్సీ మాదిగ నిరుపేద కుటుంబాలకు

న్యాయం చేయాలని డిమాండ్

ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మూడు

రోజుల దీక్ష ప్రారంభం

గుత్తి,జూలై15.అక్షర టైమ్స్:- ఎస్సీ మాదిగ నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయించి సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏపీ ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో గుత్తి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మూడు రోజుల నిరాహార దీక్ష మొదటి రోజు ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనేక ఎస్సీ మాదిగ కుటుంబాలు ఇప్పటికీ సొంత ఇంటి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. అర్హులైన భూమిలేని నిరుపేద కుటుంబాలను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని పేర్కొంటూ, రెవెన్యూ అధికారులు సమస్యను అత్యవసరంగా పరిశీలించి చట్టబద్ధంగా అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కేటాయించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజాస్వామ్యబద్ధమైన, శాంతియుత పద్ధతిలో చేపట్టిన ఈ మూడు రోజుల నిరాహార దీక్షకు అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబాలు, మహిళలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షుడికి శు భాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు

గుంతకల్,జులై15.అక్షర టైమ్స్:- ప్రతినిధి గుమ్మనూరు హరి : గుంతకల్ పట్టణం నందు గల ఈరోజు ఆర్య వైశ్య సంఘం ఎన్నికల్లో కందూరి కృపాకర్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి విచ్చేసి, నూతన అధ్యక్షుడు కందూరి కృపాకర్ శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజ ఐక్యతే అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి, విభేదాలకు తావు లేకుండా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధితో పాటు ధార్మిక, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగి, వైశ్యులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోదండరామ స్వామి ఆలయ చైర్మన్ లోకేంద్రనాథ్, గోపా జగదీష్, మేడం వెంకటేశ్వర్లు, పరుచూరి సత్య రంగయ్య, టి. రామాంజనేయులు, కొప్పరపు సుబ్రహ్మణ్యం, మంచికంటి సాయిరంగ, కదిరప్ప, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

గుంతకల్ పట్టణం టీడీపీ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్,జూలై15.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి : గుంతకల్ పట్టణం నందు గల టిడిపి పట్టణ మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు, గుంతకల్ పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ బుధవారం నిర్వహించే పట్టణ మండల స్థాయి సమీక్ష సమావేశం గుంతకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారం, రాబోయే పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల సమన్వయం, కూటమి నాయకులతో సమిష్టిగా పనిచేసే విధానాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, గుమ్మనూరు వెంకటేష్ ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు,గుంతకల్ పట్టణ, అధ్యక్షుడు గుణశేఖర్ ,కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, , వార్డు అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలువ కమిటీ చైర్మన్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అలాగే అన్ని అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజల నుండి ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవు..

మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య

ధర్మవరం,జులై15.అక్షర టైమ్స్:- పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అని, ప్రజల నుండి ఫిర్యాదులు అందితే సంబంధిత ఉద్యోగులపై, వర్కర్లపై కఠిన చర్యలు తప్పవు అని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని వార్డు శానిటేషన్, పర్యావరణ కార్యదర్శులతో సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడం లాంటివి పై ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి అపరిశుభ్రత ఉండరాదని, అలా ఉన్నట్లు సమాచారం అందితే మేస్త్రీలు శానిటరీ ఇన్స్పెక్టర్లు వేలు వెంటనే చర్యలు తీసుకోక తప్పదు అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాం సన్, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్దాం: తెదేపా నాయకులు

ధర్మవరం,జులై15.అక్షర టైమ్స్:- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.గ్రామ/వార్డు స్థాయిలలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్దామని తెదేపా నాయకులు అన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనలను అనుసరించి ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ధర్మవరం పట్టణ ,రూరల్ సమావేశం నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేష్ , ధర్మవరం పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్ మాట్లాడుతూ, తెలుగుదేశంపార్టీ నాయకులు తమ గ్రామ/వార్డు లలో పర్యటించి ప్రజల మౌలిక సదుపాయాలను వారి వ్యక్తిగత సమస్యలను గుర్తించి నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్దామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని, సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలకు నాయకులు సూచించారు అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ప్రజాక్షేత్రంలోనే ఉండాలని ప్రజలతో మమేకమవ్వాలని వారు తెదేపా నాయకులకు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ధర్మవరం నియోజకవర్గంలో పూర్తిస్తాయిలో దిగ్విజయంగా ముందుకు.తీసుకెళుతున్నందుకు నియోజకవర్గ తెదేపా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న డోర్ టు డోర్ కార్యక్రమాన్ని కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్లి రాష్ట్రంలోనే ధర్మవరం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలిపే విధంగా అందరూ కృషి చేయాలని లుపునిచ్చారు. నియోజకవర్గంలో గల పలు సమస్యలతో కూడిన తీర్మానాన్ని రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ/మండల కమిటీ సభ్యులు క్లస్టర్ ఇన్చార్జిలు,యూనిట్ ఇన్చార్జులు,తెదేపా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు వివిధ పంటల్లో పాటించవలసిన సమగ్ర ఎరువుల యాజమాన్యం ఆచరించాలి

జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య

ధర్మవరం,జులై15.అక్షర టైమ్స్:- రైతులు వివిధ పంటల్లో పాటించవలసిన సమగ్ర ఎరువుల యాజమాన్యం ఆచరించాలని, భూమితో పాటు ప్రజల ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య తెలిపారు.చిగిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి కృష్ణయ్య,లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఫణీంద్ర కుమార్ , నాబార్డ్ డిడిఎం సాయికిరణ్, , డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ కే రామసుబ్బయ్య ,

ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ సౌమ్య

ధర్మవరం ఏ డి ఏ ఎల్ లక్ష్మనాయక్, పశువైద్యాధికారి శేఖర్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, ఉద్యాన అధికారి ఈ శ్రీనివాసులు, క్రాప్ ఇన్సూరెన్స్ కంపెనీ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ దాసు, సిరి కల్చర్ అసిస్టెంట్ నారాయణస్వామి,వి హెచ్ ఎ శిరీష,ఎం పి ఈ ఓ మీన,నాయకులు ఓబిరెడ్డి ,రాఘవరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు ధర్మవరం శ్రీ లక్ష్మ నాయక్ వివిధ పంటల్లో పాటించవలసిన సమగ్ర ఎరువుల యాజమాన్యం గూర్చి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని ఆర్.ఎస్.కే లలో ఎరువులు నిలువ ఉంచుకోవాల్సిందిగా వారు తెలిపారు. ఎస్సీ ఎస్టీ క్యాటగిరికి సంబంధించి పది లక్షల విలువగల డ్రోన్లు 80 శాతము సబ్సిడీతో సరఫరా చేయబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా

తెలిపారు. వాతావరణ బీమా పథకంలో బత్తాయి, వేరుశనగ ,పత్తి , దానిమ్మ, టమోటా పంటలకు ప్రీమియం చెల్లించడానికి గడువు జూలై నెల 24 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఫసల్ బీమా పథకంలో మొక్కజొన్న, కంది, రాగి, ఆముదం పంటలకు జులై నెల 31 వ తారీకు వరకు, వరి పంటకు ఆగస్టు 15 వరకు ప్రీమియం చెల్లింపు గడువు ఉన్నట్లు తెలియజేశారు. అనంతరం నాబార్డ్ డి డి ఎం శ్రీ సాయి కిరణ్ ఏపీజీబీ మేనేజర్ సౌమ్య మాట్లాడుతూ రుణాల కోసం ప్రైవేటు వ్యక్తుల మీద ఆధారపడకుండా పంట రుణాలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు.పండిన పంటలు నిల్వ ఉంచుకొని ధర ఉన్నప్పుడు అమ్ముకోవడానికి వీలుగా ఉన్న బుణ పథకాలను , కాల పరిమితి రుణాల(ట్రాక్టర్,గొర్రెలు, మో")గురించి వివరించడం జరిగిందన్నారు.లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ రైతులు సాగు చేసి ఈ పంటలో నమోదు చేసిన పంటలకు పంటల బీమా పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ఏపీజీబీ మేనేజర్ సౌమ్యకు సూచించడం జరిగిందన్నారు. రామసుబ్బయ్య ఏరువాక కేంద్రం పుట్టపర్తి వారు జూన్ మాసంలో సాగుచేసిన వేరుశనగ కంది , ఆముదం పంటలు బెట్ట గురికాకుండా పొటాషియం నైట్రేట్ అయిదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను అని తెలిపారు సాళ్ల మధ్యలో కలుపు లేకుండా చూసుకోవలెను బెట్ట పరిస్థితి నుంచి పంట పైన ప్రభావం తగ్గించడానికి వరుసల మధ్యలో మొక్కల సంఖ్యను తగ్గించవలెను అని సూచించారు. పశువైద్యాధికారి శేఖర్ ఉద్యాన అధికారుల శ్రీనివాసులు, సిరికల్చర్ అధికారి నారాయణస్వామి తమ శాఖల అమలవుతున్న వివిధ పథకాలను రైతులకు వివరించారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో ప్రత్యేక సమీక్ష

ధర్మవరంలో తాగునీటి సమస్యలపై ప్రత్యేక సమీక్ష

అధికారులకు హరీష్ బాబు కీలక ఆదేశాలు

ప్రజా సమస్యల పరిష్కారమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం

ధర్మవరం ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: హరీష్ బాబు

నిలిచిపోయిన రూ.29 కోట్ల వాటర్ ట్యాంకుల పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హరీష్ బాబు ఆదేశం

ధర్మవరం,జూలై15.అక్షర టైమ్స్:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు, సూచనల మేరకు ధర్మవరం పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారంపై ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) సాయికృష్ణ, డిప్యూటీ ఇంజనీర్ (డీఈ) వీరేష్, వాటర్ లైన్‌మెన్‌లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఆటంకం కలిగిస్తున్న సమస్యలను ఒక్కొక్కటిగా సమీక్షించిన హరీష్ బాబు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో నీటి సరఫరాకు ప్రధానంగా కరెంట్ అంతరాయాలు, మోటార్ల లోపాలు, పైప్‌లైన్ నిర్వహణ సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు వివరించారు. వాటిపై వెంటనే

స్పందించిన హరీష్ బాబు సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా 2014 సంవత్సరంలో అమృత్ పథకం కింద సుమారు రూ.29 కోట్ల వ్యయంతో మంజూరైనప్పటికీ మధ్యలోనే నిలిచిపోయిన రెండు ప్రధాన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులపై ప్రత్యేకంగా చర్చించారు. ధర్మవరం పట్టణంలోని 22వ వార్డు సాయినగర్ మరియు 28వ వార్డు పై కాలనీలో నిర్మాణంలో ఉన్న ఈ రెండు ప్రధాన వాటర్ ట్యాంకులు పూర్తికాకపోవడం వల్ల ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. సమావేశం అనంతరం హరీష్ బాబు సంబంధిత కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్‌లతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేసి అత్యంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఇటీవల కొత్తగా మంజూరైన ఐదు మోటార్లను ఒక వారం రోజుల్లోగా అందుబాటులోకి తీసుకువచ్చి నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇంకా పట్టణంలో నీటి సరఫరా జరిగే సమయాల్లో విద్యుత్ అంతరాయం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీ)తో కూడా హరీష్ బాబు ఫోన్‌లో మాట్లాడారు. తాగునీటి పంపింగ్ జరిగే సమయాల్లో ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి సరఫరా సమయంలో విద్యుత్ సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు, వాటర్ వర్క్స్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి కరెంట్, మోటార్లు, పైప్‌లైన్‌లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని హరీష్ బాబు ఆదేశించారు. ధర్మవరం ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడడం ఎన్డీఏ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సేవను సమయానికి అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ ప్రకటనకు తగ్గట్టుగా ప్రభావవంతమైన పత్రికా హెడ్డింగ్లు కూడా సిద్ధం చేయగలను.

లేపాక్షి లో జూలై 27 నుండి 29 వరకు జరిగే రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

ధర్మవరం,జులై15.అక్షర టైమ్స్: శ్రీ సత్య సాయి జిల్లాలోని లేపాక్షి మండలంలోని ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ లో జూలై నెల 27,28,29 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే జిల్లా సైద్ధాశీతికతిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేద్దామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. వారు మాట్లాడుతూ భూమికోసం భక్తి కోసం ఎందరో వీరుల ప్రాణత్యాగం వలన భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల పూర్తి చేసుకున్నదని వారి తెలిపారు. 2014 ఎన్నికలలో ఎన్డీఏ ప్రభుత్వం ధరల నియంత్రణ, నల్లధనం వెలికితీత,జనధన్ ఖాతాలు ఉన్నవారి ఖాతాలలో రూ.15 లక్షల డబ్బు జమ చేస్తామని దేశ ప్రజలను ప్రధాని మోదీ మోసం చేయడం దారుణమన్నారు. శ్రమజీవుల స్వేదంతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీలకు కారు చౌకగా కట్టపెట్టడమే ధ్యేయంగా ప్రధాని మోడీ పాలన సాగిస్తున్నారని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కారు చౌకగా కట్టపెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ గ్రామీణ



జాతీయ ఉపాధి హామీ పథకానికి విబి జి రాంజీ పేరు చేర్చడం దుర్మార్గమన్నారు.రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు సూపర్ సిక్స్ పథకాలలో చెప్పిన విధంగా పట్టణాలలో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ.4 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మహిళా శక్తి పేర మహిళలకు నెలకు రూ.1500 జమ చేస్తామన్న హామీ ఏమైందని,నిరుద్యోగ భృతి, విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్,స్కాలర్ షిఫ్ ఆటకెక్కించడం సరి కాదని హితువు పలికారు.టిడ్కో ఇండ్లను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అంద జేయాలని కోరారు. కరువు, వలసలు,ఆత్మహత్యల నిర్మూలన కోసం శాశ్వత పరిష్కారాలు నిర్వహించాలని వారి డిమాండ్ చేశారు. ఇటీవలే బత్తలపల్లి లో శిక్షణా తరగతులకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. కావున నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి ,తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలోని సిపిఐ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్‌పై గుడిబండ పోలీసుల కఠిన చర్యలు

డ్రంక్ అండ్ డ్రైవ్‌కు రూ.10 వేల జరిమానా

నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరిక

గుడిబండ,జూలై15.అక్షర టైమ్స్:- గుడిబండ మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన ముగ్గురిని పోలీసులు పట్టుకుని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించింది.అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించిన సుమారు 20 మందిని కూడా కోర్టులో హాజరుపరచగా, ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా గుడిబండ ఎస్ఐ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే డ్రంక్ అండ్ డ్రైవ్‌ను ఏమాత్రం సహించబోమన్నారు. ఇకపై కూడా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని రూ.10,000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రెండోసారి అదే నేరానికి పాల్పడితే జైలు శిక్ష కూడా తప్పదని స్పష్టం చేశారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గొడవలకు దిగడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలను అరికట్టేందుకు ఓపెన్ డ్రింకింగ్‌పై కూడా నిరంతర తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలందరూ చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని గుడిబండ ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

రికార్డు స్థాయిలో గుంతకల్ పరిసర ప్రాంతాలలో పరిశీలిస్తున్న గుంతకల్ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి

గుంతకల్,జూలై15.అక్షర టైమ్స్:- ప్రతినిధి గుమ్మనూరు హరి : గుంతకల్ పట్టణం నందు గల చుట్టూ పరిసర ప్రాంతాలలో గుంతకల్ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి రికార్డు స్థాయిలో ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరిశీలిస్తున్నారు విషయం ఏమనగా మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ప్రతిరోజు 1 లేదా 5 సమస్యలను తీరుస్తున్నారు 1 మస్తానయ్య దర్గా, పరిశీలన, 2 అన్న క్యాంటీన్ పరిశీలన,3 గంగానగర్ ,ఓవర్ హెడ్ ట్యాంక్ లైన్ డామేజ్ పరిశీలన, 4 కొత్త 250 ఎం ఎం సైజు గల ఎం ఎస్ పైప్ లైన్ పరిశీలన, 5 పలు వార్డులు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలన. ఇలా ప్రతిరోజు ప్రజలకి అందుబాటులో ఉండి ప్రజల కి పరిష్కారం తీరుస్తున్న కమిషనర్ లక్ష్మీదేవి ఇలా మస్తానయ్య, దర్గా, కొత్తగా ఏర్పాటు చేసిన పైపు లైన్లు త్రాగునీటి సమస్య తక్షణమే ప్రజలకు సమస్యలను రికార్డు స్థాయిలో తీరుస్తున్న మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

చక్కటి కంటిచూపు చక్కటి విద్యకు మార్గం

జిల్లా అంధత్వ నివారణ అధికారిని డాక్టర్ అనురాధ

ధర్మవరం,జులై15.అక్షర టైమ్స్:- చక్కటి కంటిచూపు-చక్కటి విద్యకు మార్గం అవుతుందని జిల్లా అందత్వ నివారణ అధికారిని డాక్టర్ అనురాధ తెలిపారు. ధర్మవరం మండలం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిగిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోవిద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మొత్తం 142 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో ముగ్గురికి మాత్రమే కంటి అద్దాలకు సిఫారసు చేయడం జరిగింది అని తెలిపారు. విద్యార్థులకు కంటిచూపు యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరిగిందన్నారు.కంటి చూపు మెరుగు పడటానికి ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి? అలాగే విటమిన్ ఏ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు గురించి విద్యార్థులకు తెలియజేశామన్నారు.మొబైల్ ఫోన్లు ఎక్కువగా వాడకూడదని విద్యార్థులకు తెలియజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్థాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప ,హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిమ్మారెడ్డి, ఉపాధ్యాయ బృందం , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ టైంలో డాక్టర్స్.. ఈ రంగు దుస్తులనే ఎందుకు ధరిస్తారో తెలుసా? అసలు కారణం ఇదే..

మీరు హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు,నర్సులు ఎక్కువగా గ్రీన్ లేదా బ్లూ కలర్ దుస్తులు ధరించడం ఎక్కువగా చూసి ఉంటారు. కానీ వారు ఎప్పుడూ ఇవే రంగు దుస్తువులు ఎందుకు ధరిస్తారో మీకు తెలుసా? అయితే అలసు దీని వెనక ఉన్న శాస్త్రీయ, ఆరోగ్య,సాంప్రదాయ కారణాలు ఏంటో తెలుసుకుందాం పదండి.ఆపరేషన్ సమయంలో డాక్టర్‌లు ఎక్కువగా కర్తాన్ని చూస్తారు. అది ఎరుపు రంగులో ఉంటుంది. మన శరీరంలోని అవయవాల్లో కూడా మొత్తం రక్ నిండి ఉంటుంది.దీంతో వాళ్లు ఎక్కువ సమయం ఎరుపు రంగునే చూడాల్సి వస్తుంది.ఈ ఎరుపురంగు వారి కళ్లపై ఒత్తిడి తెస్తుంది.అలాంటి సందర్భంలో ఆకుపచ్చ లేదా నీలం రంగులు చూడడం వల్ల కళ్లకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.దీంతో వైద్యులు సూక్ష్మవస్తువులను కూడా స్పష్టంగా చూడగలుగుతారు.

ఏకాగ్రతను పెంచడం

కొన్ని ఆపరేషన్స్ గంటల తరబడి చేయాల్సి ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో వైద్యులు పరధ్యానంలో పడటం సహజం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులు వంటి ప్రశాంతమైన రంగులు మనస్సును రిఫ్రెష్ చేస్తాయి. ఇవి ఎక్కువసేపు దృష్టి పెట్టడంలో, పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

లైటింగ్ ప్రభావ నియంత్రణ

ఆపరేషన్ థియేటర్లలో చాలా తీవ్రమైన లైట్స్‌ను ఉపయోగిస్తారు.అలాంటప్పుడు డాక్టర్లు తెల్లటి దుస్తులు ధరిస్తే, ఆ కాంతి ప్రతిబింబించి కళ్ళపై ఎఫెక్ట్ పడుతుంది.అలా పండకుండా ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులు ధరిస్తారు. ఇవి కాంతిని రిఫ్లెక్ట్ చేయవు.

పరిశుభ్రత,ఇన్ఫెక్షన్ నియంత్రణ

ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులపై ఏదైనా రక్తం లేదా మందు మరకలు ఉంటే వెంటనే కనిపిస్తాయి. ఇది వైద్య సిబ్బంది వాటిని త్వరగా శుభ్రం చేయడానికి అనుమతిస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.